


# కనువిప్పు

ఏది నేరమో, ఏది కాదో విర్ణయించడానికి కేవలం చట్టం ఒక్కటి మాత్రమే చాలదు. నేరం అనే విర్ణయించినా దానికి బాధ్యులు ఎవరో, ఎంతమట్టుకు బాధ్యత వహిస్తారో చెప్పడం సాధ్యం కాదు. అలాంటప్పుడు శిక్ష గురించి ఆలోచించడం వ్యర్థం.

ముంజులూరు

**విశ్వనాథం** గారింట్లో దొంగతనం జరిగింది.

ఆ వార్త మొదటిసారిగా ఇంటి ఆవరణ దాటించింది విశ్వనాథంగారి ఇంటి పనిమనిషి. తరవాత అది ఊరంతా పాకింది.

"సంవత్సరం కాకుండా రెండోసారి అయిదువందల రూపాయలు, గదిలో అలమారులో పెట్టినవిపోయాయి. ఎందుకుపోవూ? మొదటి దఫా గడియారం పోయినప్పుడు తగిన చర్య తీసుకుంటే కదా?"

"ఆయనకేం సాధూ మహరాజ్! అంతో ఇంతో తండ్రి సంపాదించింది ఉంది. ఇంకా ఇటువంటి చిన్న చిన్న దొంగతనాలు జరిగినా ఆస్తి తరగదు!"

"ఎంత ఉన్నవాడైనా సొమ్ము విలువ తెలియకుండా తగిన కట్టుదిట్టంచెయ్యలేకపోయినాడంటే అసమర్థత కాక మరేమంటారు?"

ఎవరికి తోచినట్లు వారు విమర్శించారు.

ఆ ఇంట్లో అప్పుడు ఉన్న వ్యక్తులే ఇప్పుడు ఉన్నారు. గడియారం పోయినప్పుడు విశ్వనాథంగారు ఇంట్లో లేరు. ఇప్పుడు ఉన్నారు. అంతే తేడా!

"సొమ్మెలా పోయింది?" అందరికి చిత్ర సమస్యలా

తయారయింది.

కాని, విశ్వనాథంగారి దూరవు బంధువు సుబ్బారావు మాత్రం, "ఇది ఆ దొంగవెధవ చంచయ్య పనే! వాడి ముఖం చూడగానే ఎవరైనా పసికట్టవచ్చు. మా విశ్వనాథం వెర్రికాకపోతే దొంగ దొర అవుతాడా? ఎన్నో సార్లు చెప్పాను, వాడి పుట్టుపూర్వోత్తరాలు మనకు తెలియనప్పుడు పాలేరుగా పెట్టుకోవద్దని!" అని అన్నాడు. ఇదే మాట క్రితంసారి గడియారం పోయినప్పుడు కూడా అన్నాడు.

విశ్వనాథం మాత్రం ఈ సారి ఉపేక్షించ దలచ లేదు. తాడో పేడో తేల్చెయ్యాలన్న నిర్ణయానికి వచ్చాడు. మొదట్లో ఊళ్లో వాళ్ల విమర్శనలకు వొటికి వచ్చినట్లు తిట్టుకున్నాడు.

'తన సొమ్మేకదా పోయింది? పీళ్లంతా దేనికి కల్పించుకుంటున్నారు? నే నేమైనా సహాయంచెయ్యండి అని అర్థించానా? సొమ్ము పోతూన్నందుకు నా కా మాత్రం బాధ్యత తెలియదా?'

ఇటువంటి అభిప్రాయంతో ఉన్న విశ్వనాథంగారు అకస్మాత్తుగా తాడో పేడో తేల్చాలన్న నిర్ణయానికి రావడానికి ఒక విధంగా సుబ్బారావు క్రితంసారి గడియారం పోయినపుడు, "పోయిన వస్తువు చిన్నదైనా జరిగింది దొంగతనం. నీ దృష్టిలో వస్తువుకు విలువ లేక పోవచ్చు. కాని, సంఘం దృష్టిలో 'దొంగతనం' మహా నేరం. శిక్షార్హం. ఈ సారి చర్య తీసుకోకపోతే దొంగ దృష్టిలో నువ్వు ఒక అసమర్థుడివి. జాలి తలిచి వదిలి వేశావన్న అభిప్రాయం వాడి దృష్టిలో ఏ కోశానా ఉండదు. మళ్లీ దొంగతనం చేస్తాడు. తప్పక జరిగి తీరుతుంది. కాబట్టి దొంగను దొంగగానే గౌరవించాలి.సహృదయతతో వదిలిపెట్ట దలుచుకుంటే నే చెప్పేది లేదు. కాని, నే చెప్పేది ఒక్క విషయం గుర్తుంచుకో. తప్పు అంతా చేస్తారు. దాన్ని సరిదిద్దుకునేటట్టు చెయ్య వలసిన బాధ్యత అది తప్పని గ్రహించినవాడిదే!" అని చెప్పడం కారణం. అది అక్షరాలా నిజం అయింది.

సుబ్బారావు చెప్పినట్టుగా దొంగను క్రితంసారి తను దండించలేదు. ఎందుకని? మళ్లీ ఇంట్లో . సొమ్ము పోయింది. మొదట్లోనే తను తగిన జాగ్రత్త పడి ఉంటే ఈనాడు ఇది జరిగేదా?

'ఎవరిని శిక్షించాలి? ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడన్నారు.'

ఒకసారి దీర్ఘంగా ఆలోచించి బరువుగా నిట్టూర్చి "ఒరేయ్, చంచయ్యా!" అని బిగ్గరగా కేకవేశాడు. ఆ కేకతో ఇంటిల్లిపాదీ పరుగెత్తుకు వచ్చారు. వారి వెనకాలే చంచయ్య కూడా వచ్చాడు.

అందరివంక పరిశీలనగా చూసి, "మనింట్లో డబ్బు పోయింది. విన్నారుగా?" అన్నాడు విశ్వనాథం.


ఎవరూ సమాధానం చెప్పలేదు. గుడ్లు అప్పగించి ఏమి జరుగుతుందోనని చూశారు. చంచయ్యమాత్రం ..ం వంచుకున్నాడు.

"క్రితంసారి గడియారం పోయింది. ఈసారి డబ్బు పోయింది. ఆ గడియారం కొన్న ఖరీదు కూడా అది పోయిన తరవాతే నేను ఇచ్చాను. అబ్బాయే పట్టుకువెళ్లి ఇచ్చాడు. ఆ సంగతి ఆయన్నే అడగండి" అంటూ కొడుకును కేకవేశాడు.

"ఇప్పుడే ఫ్రెండ్ వస్తే అలా బయటికి వెళ్లాడు, నాన్నా" అని సమాధానం చెప్పింది కూతురు.



హార్వే
ట్విన్ టస్కర్
వస్త్రాలు
పాప్లిన్ – డ్రిల్ – కెంబ్రిక్
తయారు చేయువారు :
మధుర మిల్స్ కంపెనీ లిమిటెడ్
నాణ్యతగల్గి మాటకు ప్రపంచ ప్రసిద్ధిపొందినది.
మధురకు చేరిన హార్వేన్
BENSONS 3/MMC/29 TEL.

ఫార్గో
గేస్ మేంటిల్స్


ప్రకాశవంతమైన కాంతి కొరకు
మరియు మన్నికైన ఉపయోగానికి
తయారు చేయువారు
ఫార్గో మేంటిల్ ప్రోడక్ట్స్
343-బి, హిల్ బందర్ రోడ్,
బాంద్రా, బొంబాయి-50, ఎ.ఎస్.
TEL/ RPC 829

'ఊఁ. అప్పుడే వెళ్లాడా!' అనుకుంటూ వీధిలోకి వెళ్లాడు చంచయ్యను వెంటబెట్టుకుని.

సాయంత్రానికల్లా విశ్వనాథం గారి ఇంటిముందు సైకిలుపెట్టి లోపలికి వెళ్లి తిరిగి వచ్చేసరికి సైకిలు లేదు, చంచయ్య లేడు అన్న వార్త మళ్లీ ఊరి వారి నోటికి మేత కల్పించింది. ఊహాగానాలు చేశారు.

సైకిలు పోయినదని, చంచయ్యమీద తనకు అనుమానం ఉన్నదని పోలీసు రిపోర్టు ఇచ్చాడు సుబ్బారావు. పోలీసుస్టేషన్‌నుండి సుబ్బారావు బయటికి రాకమునుపే విశ్వనాథంగారు లోపలికి వచ్చి, "దొంగ దొరికాడు. ఇడుగో" అంటూ తన వెనకగా ఉన్న వ్యక్తిని ముందుకు నెట్టాడు.

అతన్ని చూడగానే అంతా ఆశ్చర్యపోయారు.

విశ్వనాథంగారి ఏకైక పుత్రుడు శంకరం!

"వీడు నా కొడుకని చెప్పుకోవటానికి కూడా సిగ్గు చేటు! మొదట్లోనే తప్పటడుగు వేశాను. నా ఇంట్లో గడియారం, డబ్బు పోయిందంటే దొంగఎవరో నాకు తెలుసు! కాని, కన్న కొడుకు, అందులోను తల్లిలేని పిల్లవాడన్న మమకారంతో బయటికి పొక్కకుండా కప్పిపుచ్చుకున్నాను.

"అమాయికుడైన చంచయ్యమీద అభాండాలెన్ని వేసినా వాడి మనసు నొవ్వకుండా జాగ్రత్తగా చూశాను. ఊరంతా వాడినే అనుమానించింది. వాడు నిరుపేద! కూటికి గతిలేక నా వద్ద పాలేరుగా చేరాడు. కొద్ది కాలంలోనే వాడి నిజాయితీ గ్రహించాను. అటువంటి అమాయికుణ్ణి దొంగ అని ఏ ఆధారంతో అనాలి? కూటికి గతిలేక కష్టపడి నా దగ్గిర పనిచేస్తున్న చంచయ్యను దొంగగా అనుమానించారే కాని, హాయిగా తిని తిరగవలిసిన నా కొడుకును గూర్చి ఎవరైనా తలచారా?

"నిజం నా ఒక్కడికే తెలుసు!

"ఊళ్లో ఏది జరిగినా ముందు అన్యాయం జరిగేది చంచయ్యకు! దానికి నేను, నా లోని స్వార్థము ముఖ్య కారణాలు. అందువల్ల అన్యాయం జరుగకూడదన్న ముందుచూపుతో వేరే జీవనాధారం చూసుకోమని వాడికి డబ్బిచ్చి పంపించాను. అది తెలియని రహస్యం! అంతా చంచయ్య పారిపోయాడన్నారు. మా సుబ్బారావుకి మొదటినుండి చంచయ్యమీద ఎందుకనో సదభిప్రాయం లేదు. ఆ దృష్టితోనే వాడి మీద అనుమానంగా ఉందని మీకు రిపోర్టు ఇస్తానని స్టేషనుకు వచ్చాడు. సైకిలు నా ఇంటి దగ్గరే ఉంది" అంటూ సుబ్బారావు వైపు తిరిగి, "దొంగను దొంగగానే గౌరవించాలన్న నీ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. సహజంగా సొమ్ము ఒకచోట ఉంటే, అనుమానం వేరొకచోట ఉంటుంది! మా వాడిని పిలిచి చెడామడా తిట్టేసరికి నిజం చెప్పాడు.

"సైకిలు ఎవరూ ఎత్తుకుపోలేదు! కావాలనే దాన్ని మా ఇంట్లో మా వాడు దాచాడు. అదైనా మరొకరి సలహా మీద!

"దోషి ఎవరు? ఎవరిని శిక్షించాలి" అని అన్నాడు విశ్వనాథం.

"తండ్రిగా కొడుకును మొదటినుండి అదుపులో పెట్టుకోనందుకు నన్ను శిక్షించాలా?

"ఎదటివారి సొమ్ము దొంగిలించకపోయినప్పటికీ అటువంటి దొంగ ప్రవృత్తి అలవరుచుకున్నందుకు కొడుకును దండించాలా? లేక సలహా ఇచ్చిన వ్యక్తి నా ఇంట్లో జరిగిన దొంగతనాలకు కూడా ప్రోత్సాహం ఇచ్చాడన్న నెపంతో అతగాడిని దోషిగా నిర్ణయించాలా?" ఉద్రేకంతో అరిచాడు విశ్వనాథం.

సుబ్బారావు విశ్వనాథం రెండు చేతులు పట్టుకుని, "క్షమించు, విశ్వనాథం! ఒకసారి చంచయ్యను నేనే అనవసరంగా తూలనాడి అతనిచేత మాటపడ్డాను. అవివేకంతో అతనికి ప్రతీకారం చెయ్యాలనుకున్నాను. నీ ఇంట్లో జరిగే యదార్థం తెలియక చంచయ్యపై అపవాదు, అనుమానం ఊళ్లో రేకెత్తించాను. నా సైకిలు దాచేసి చంచయ్యపై నేరం మోపాలన్న దురభిప్రాయంతో మీ వాడిని ఒప్పించాను. తప్పు చేశాను" అని అన్నాడు.

"కాదు, తప్పు చేసింది నేను" అని అన్నాడు శంకరం.

"మీ రెవరూ కాదు, నేను" అంటూ శంకరం దగ్గిరకు వెళ్లి చాచి ఒక లెంపకాయ ఫెడీమని కొట్టి, "ఈ పని నేను ఎప్పుడో చేసి ఉండవలసింది" అని విశ్వనాథం అన్నాడు.

శంకరం మాట్లాడలేదు. సుబ్బారావు ఆశ్చర్యపోయాడు. ★



మింటికెదిగిన తరులు ఫోటో—ఎల్. ఆర్. గ్రోవర్ (రొహతక్)